रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

**असाधारण**
**EXTRAORDINARY**
**అసాధారణ**

**भाग XVI अनुभाग 1**
**Part XVI Section 1**
**భాగము XVI అనుభాగము 1**

**प्राधिकार से प्रकाशित**
**PUBLISHED BY AUTHORITY**
**ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది**

| | | | | |
|---|---|---|---|---|
| सं. ३ | नई दिल्ली | सोमवार | २५ जून, २००१ / आषाढ, १९२३ शक | खंड १२ |
| No. 3 | New Delhi | Monday | 25th June, 2001 / Ashada, 1923 Saka | Vol. 12 |
| సంఖ్య 3 | న్యూఢిల్లీ | సోమవారము | 25 జూన్, 2001 / ఆషాఢ, 1923 శక | సంపుటము. 12 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 15th December, 2000 / 4-5 Margashira, 1922 Saka*

The translation in Telugu of the following namely :-

(1) The Excise (Spritis) Act, 1863 (Act No. 16 of 1863); (2) The Arya Marriages Validation Act, 1937 (Act No. 19 of 1937); (3) The Official Languages Act, 1963 (Act No. 19 of 1963); (4) The Muslim Personal Law (Shariat) Application Act, 1937 (Act No. 26 of 1937); (5) The Unclaimed Deposits Act, 1866 (Act No. 25 of 1866); (6) The Indian Matrimonial Causes (War Marriages) Act, 1948 (Act No. 40 of 1948); (7) The Converts Marriage Dissolution Act, 1866 (Act No. 21 of 1866); (8) The Hyderabad Export Duties (Validation) Act, 1955 (Act No. 20 of 1955); (9) The forfeited Deposits Act, 1850 (Act No. 25 of 1850); (10) The Anand Marriage Act, 1909 (Act No. 7 of 1909); (11) The Kazis Act, 1880 (Act No. 12 of 1880); (12) The Cutchi Memons Act, 1938 (Act No. 10 of 1938) and (13) The Mussalman Wakf validation Act, 1913 (Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

(Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 15 డిసెంబరు, 2000 / 4-5 మార్గశిర, 1922 శక*

ఈ క్రింది చట్టములు అనగా :--

(1) ది ఎక్సైజ్ (స్పిరిట్స్) యాక్టు, 1863 (1863లోని 16వ చట్టము); (2) ది ఆర్య మ్యారేజెస్ వ్యాలిడేషన్ యాక్టు, 1937 (1937లోని 19వ చట్టము); (3) ది అఫీషియల్ ల్యాంగ్వేజెస్ యాక్టు, 1963 (1963లోని 19వ చట్టము); (4) ది ముస్లిం పర్సనల్ లా (షరియత్) అప్లికేషన్ యాక్టు, 1937 (1937లోని 26వ చట్టము); (5) ది అన్‌క్లెయిండ్ డిపాజిట్స్ యాక్టు, 1866 (1866లోని 25వ చట్టము); (6) ది ఇండియన్ మ్యాట్రిమోనియల్ కాజెస్ (వార్ మ్యారేజెస్) యాక్టు, 1948 (1948లోని 40వ చట్టము); (7) ది కన్‌వర్ట్స్ మ్యారేజ్ డిసాల్యూషన్ యాక్టు, 1866 (1866లోని 21వ చట్టము); (8) ది హైదరాబాదు ఎక్స్‌పోర్ట్ డ్యూటీస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1955 (1955లోని 20వ చట్టము); (9) ది పోర్‌ఫిటెడ్ డిపాజిట్స్ యాక్టు, 1850 (1850లోని 25వ చట్టము); (10) ది ఆనంద్ మ్యారేజ్ యాక్టు, 1909 (1909లోని 7వ చట్టము); (11) ది కాజీస్ యాక్టు, 1880 (1880లోని 12వ చట్టము); (12) ది కఛిమెమన్స్ యాక్టు, 1938 (1938లోని 10వ చట్టము) మరియు (13) ది ముసల్మాన్ వక్ఫ్ వ్యాలిడేషన్ యాక్టు, 1913 (1913లోని 6వ చట్టము) యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# భారత వివాహ సంబంధ వ్యాజ్యముల (యుద్ధ వివాహముల) చట్టము, 1948

## (1948 లోని 40వ చట్టము)

(3 సెప్టెంబరు, 1948)

### కొన్ని వివాహ సంబంధ వ్యాజ్యములలో తాత్కాలిక అధికారితను న్యాయస్థానములకు ఒసగుటకైన చట్టము

కొన్ని వివాహ సంబంధ వ్యాజ్యములలో తాత్కాలిక అధికారితను న్యాయస్థానములకు ఒసగుట ఉపయుక్తమైనందున;

ఇందుమూలముగ ఈ క్రింది విధముగ శాసనము చేయడమైనది:-

1. (1) ఈ చట్టమును, భారత వివాహ సంబంధ వ్యాజ్యముల (యుద్ధ వివాహముల) చట్టము, 1948 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ.

(2) ఇది, 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము బి-భాగము రాజ్యములలో చేరియుండిన రాజ్యక్షేత్రములు మినహా, యావద్భారత దేశమునకు విస్తరించును.

2. ఈ చట్టమునందు విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "ఉన్నత న్యాయస్థానము" అను పదము, భారత విడాకుల చట్టము, 1869లో దానికి ఏ అర్థము కలదో ఆ అర్థమునే కలిగియుండును; 1869లో 4వ చట్టము.

(బి) "వివాహము" అను పదపరిధియందు మొదటి నుండియు చెల్లని వివాహముగా తాత్పర్యితమైన వివాహము చేరియుండును, మరియు, "భర్త" "భార్య" అను పదములు తదనుగుణముగా అన్వయింపబడవలెను;

(సి) "యుద్ధ కాలావధి" అనగా 1939, సెప్టెంబరు 3వ దినమున ప్రారంభమై 1946, మార్చి 31వ దినమున అంతమైన కాలావధి అని అర్థము.

3. వివాహ సమయమున భర్త భారత దేశమునకు వెలుపల అధివాసము కలిగియుండి, భార్య వివాహమునకు అవ్యవహిత పూర్వము భారత దేశమునందు అధివాసము కలిగియుండి యుద్ధ కాలావధిలో జరుపబడినట్టి వివాహములకు ఈ చట్టము వర్తించును: చట్టపు వర్తింపు.

అయితే, వివాహము జరుపబడిన పిదప పక్షకారు లిరువురును భర్త అప్పుడు అధివాసము కలిగియున్న దేశములో కలిసి నివసించియున్నచో, ఆ వివాహమునకు ఈ చట్టము వర్తించదు.

పై వినాయింపు నిమిత్తము అమెరికా సంయుక్త రాష్ట్రము అంతయు, యునైటెడ్ కింగ్డమ్ అంతయు మరియు ఏదేని బ్రిటిషు స్వాధీన క్షేత్రము అంతయు, వీటిలో ప్రతియొకటియు ఒక దేశముగా ఎంచబడవలెను. విశదీకరణ.

ఉన్నత న్యాయ స్థానముల అధికారిత యొక్క తాత్కాలిక విస్తరింపు.
1869లో 4వ చట్టము.

4. పక్షకారులిరువురును అన్ని ముఖ్య సమయములలో భారతదేశమునందు అధివాసము కలిగియుండిన ఎట్లో అట్లే ఈ చట్టము వర్తించు వివాహము యొక్క ఏ సందర్భములోనైనను విడాకుల లేక వివాహము రద్దగు చర్యలయందును, వాటికి సంబంధించియు ఉన్నత న్యాయస్థానము అధికారితను కలిగియుండును, మరియు ఈ చట్టము క్రింద తేబడిన ఏవేని అట్టి చర్యలు భారత విడాకుల చట్టము, 1869 క్రింద తేబడియుండినయెడల ఎట్లో అట్లే వీలైనంతమేరకు ఆ చర్యలకు ఆ చట్టము యొక్క నిబంధనలు, ఈ చట్టపు నిబంధనలకులోబడి, వర్తించును:

అయితే,-

(ఎ) అర్జీదారు లేక ప్రత్యర్థి క్రైస్తవ మతావలంబియైయుండి, మరియు

(బి) ఈ చట్టము ప్రారంభమైనప్పటి నుండి మూడు సంవత్సరములలో విడాకుల లేక వివాహపు రద్దుకై చర్యలు ప్రారంభింపబడిననే తప్ప,

ఈ పరిచ్ఛేదము ఆ విడాకుల లేక వివాహము రద్దు చర్యల సంబంధమున వర్తించరాదు.

వ్యావృత్తి.

5. విడాకుల లేక వివాహము రద్దగు చర్యలు ప్రారంభించిన సమయమున పక్షకారులు భారత దేశములో ఎచటనైనను అధివాసము కలిగియుండినపుడు, అట్టి చర్యలయందును వాటికి సంబంధించియు ఉన్నత న్యాయస్థానమునకు గల అధికారితను ఈ చట్టములోనిదేదియు విస్తరించునట్లుగాని మార్చునట్లు గాని భావింపబడరాదు.

కొన్ని డిక్రీలను, ఉత్తరువులను గుర్తించుట.
7వ మరియు 8 జార్జి. 6 సి. 43.

6. యునైటెడ్ కింగ్డమ్‌లో వివాహ సంబంధ వ్యాజ్యముల (యుద్ధ వివాహముల) చట్టము, 1944ను బట్టి చేయబడిన ఏదేని డిక్రీ లేక ఉత్తరువు యొక్క శాసనమాన్యత ఈ చట్టమునుబట్టి భారతదేశ రాజ్యములలోని అన్ని న్యాయస్థానములలో గుర్తించబడవలెను.

నియమములను చేయుటకు అధికారము.

7. ఉన్నత న్యాయస్థానము, ఈ చట్టపు ఉద్దేశములను నెరవేర్చు ప్రయోజనము కొరకై ఆవశ్యకమగు నియమములను చేయవచ్చును.